ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Wednesday , October 22, 2008 Today's Paper





# లండన్‌లో దసరా వేడుకలు

లండన్ : లండన్‌లోని తెలుగు అసోసియేషన్ (తాల్) ఆధ్వర్యంలో విజయ దశమి వేడుకలు వైభవంగా జరిగాయి. లండన్ నగరంలోని బ్రెంట్ టౌన్ హాల్‌లో జరిగిన దసరా ఉత్సవాలకు 600 మంది తెలుగు ప్రజలు హాజరయ్యారు. యూరోపియన్ తెలుగు అసోసియేషన్ (ఈటీఏ), తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్ (టాస్), మిల్టన్ కెనీస్, ఆంధ్రా, మాంచెస్టర్, మాతా, యూకే తెలుగు అసోసియేషన్ల సంయుక్త సహకారంతో దసరా పండుగ నిర్వహించారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్రెంట్ కౌన్సిల్ మేయర్ రాల్ఫ్‌ఫాక్స్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు నిర్వహించినట్లు తాల్, ఈటీఏ అధ్యక్షులు డాక్టర్ రాములు, డాక్టర రాజశేఖర్‌రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్ అధ్యక్షుడు శ్యామ్, ఆంధ్రాఅసోసియేషన్ అధ్యక్షుడు కసి విశ్వనాథ్, ఎంకేటీస్, మాతా ప్రతినిధులు శ్రీధర్, రషీద్‌లతో పాటు యామిని కళ్యాణి, ఈటీఏ ఉపాధ్యక్షురాలు పెద్ది నిర్మల తదితరులు పాల్గొన్నారు.

|| PREVIOUS|| || BACK || TOP ||

Print This Page

DISTRICTS NEWS
ఆదిలాబాద్
అనంతపురం
చిత్తూరు
కడప
తూర్పుగోదావరి
గుంటూరు
హైదరాబాద్
కరీంనగర్
ఖమ్మం
కృష్ణ
కర్నూలు
మహబూబ్‌నగర్
మెదక్
నల్గొండ
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
నిజామాబాద్
ప్రకాశం
రంగారెడ్డి
శ్రీకాకుళం
విజయనగరం
విజయవాడ
విశాఖపట్నం
వరంగల్
పశ్చిమగోదావరి
OTHER STATES
ఢిల్లీ
కర్ణాటక
మహారాష్ట్ర
ఒరిస్సా
తమిళనాడు

STORIES
ప్రపంచానికిది 68వ జాబిలి యాత్ర
బ్యాలాలు నుంచే కథంతా!
చందమామ కబుర్లు
'యువగర్జన' విజయవంతానికి
అమెరికాలో ప్రవాసుల యాత్ర
తెలుగువారి కోసం లక్ష డాలర్లనిధి : తానా

OPINION POLL
ద్రవ్యోల్బణాన్ని నియంత్రించలేక పోవడం